అందరికీ సముచిత స్థానం కల్పిస్తా



బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి



వినాయక్‌నగర్‌లో సమావేశమైన మర్రి రాజశేఖర్‌రెడ్డి, నందికంటి శ్రీధర్

కుషాయిగూడ: తనపై విశ్వాసంతో బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఎల్ఆర్ సమక్షంలో పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు సుముఖత చూపుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అందరు ఐక్యంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికే అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అభివృద్ధితో పాటు అందరి బతుకుల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుమ్మడి జంపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: నాచారం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఎర్రకుంటకు చెందిన 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి ఆయన ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జంగం అశోక్, భిక్షపతి, అశన్న, వాసు దేవరావు, భారతమ్మ, రేణుక, పద్మ, మంజు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామంతాపూర్: బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోతో పాటు తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఉప్పల్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. రామంతాపూర్ మార్కండేయ దేవాలయంలో శనివారం నిర్వహించిన బీజేపీ డివిజన్ కార్యకర్తలు, నేతల సమావేశానికి ఆయన హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నేత పాలకూరి శ్రీకాంత్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ముస్తాక్, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వైస్ చైర్మన్ ధీటి మల్లయ్యతో పాటు ముత్యాల నరసింహ, జహంగీర్, సూరం శంకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయండి

మౌలాలి: ప్రజా సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికీ అందించే విధంగా పనిచేస్తామని బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక బస్తీలో గుత్తి రాంచందర్, ఎమ్మార్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరయ్యారు.



పార్టీలో చేరుతున్న వారితో బండారి లక్ష్మారెడ్డి



సమావేశంలో శ్రీధర్‌రెడ్డి

బీ ఆర్ఎస్‌లో భారీగా చేరికలు

రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గం ప్రతినిధి ఇల్లటం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు, నేతలతో కలిసి శనివారం ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు.



బీజేపీలోకి పలువురు నేతలు



బీజేపీలో చేరుతున్న చిలుకానగర్ టీడీపీ నేతలు

ఉప్పల్: రామంతాపూర్‌లో నిర్వహించిన బీజేపీ అసెంబ్లీ సమావేశంలో చిలుకానగర్‌కు చెందిన పలువురు నేతలు కర్ణాటక మాజీ మంత్రి సుధాకర్, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సమక్షంలో బీజేపీలో చేరారు. టీడీపీ సీనియర్ నేత మాజీ కౌన్సిల్ బొమ్మగాని దాస్‌గౌడ్, సీనియర్ యువనేత బొమ్మగాని చైతన్యగౌడ్ బీజేపీలో చేరారు. మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవసాని బాలచందర్, గోనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

మల్లాపూర్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మల్లాపూర్‌లో పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఓటర్లకు కాంగ్రెస్ పథకాలనే ఆరు గ్యారంటీ హామీలను వివరించారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, పీజీ సుదర్శన్, ఓబీసీ మాజీ జిల్లా చైర్మన్ బొంగొని ఉమేష్‌గౌడ్, రాజేష్, కొప్పెర సాయిగౌడ్, దంతూరి రాజుగౌడ్, బాలరాజ్‌గౌడ్, ఫసీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలిగా విజయ



ఉప్పల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం

ఉప్పల్: 60 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా కల్లు గీత పారిశ్రామిక సహకారం సంఘం ఎన్నికల్లో మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైంది. ఉప్పల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు శనివారం ఉప్పల్‌లో నిర్వహించారు. పండ్ల విజయ అధ్యక్షురాలిగా, బింగి భిక్షపతిగౌడ్ ఉపాధ్యక్షులుగా, మద్దెల లక్ష్మి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సంఘం డైరెక్టర్లుగా విశ్వనాథగౌడ్, పంజాల భాగ్యరేఖను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ 60 సంవత్సరాల చరిత్రలో మహిళ అధ్యక్షురాలిగా ఏనాడూ ముందుకు రాలేదని, ఎంపిక కాలేదని మహిళలు గీత సహకార ఎన్నికల్లో ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ఇలాంటి సంఘాల్లో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బోంగు రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మల్లాపూర్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ప్రముఖ కొరియోగ్రాఫర్ నైసీ జోసెఫ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య అన్నారు. సీబీఎస్సీ నేషనల్ ఏరోబిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు శనివారం ముగిశాయి. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ట్రోఫీలను అందజేశారు. దేశవ్యాప్తంగా 200 పాఠశాలలు ఈ పోటీలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో డీపీఎస్ వైస్ ప్రిన్సిపాల్ గౌరి, విద్యాసంస్థల సీఓఓ మల్కా యశస్వి, ప్రిన్సిపాల్ సునీతారావు తదితరులు పాల్గొన్నారు.



ఎరోబిక్స్ పోటీలో విజేతలతో మల్కా కొమరయ్య తదితరులు

ద్విచక్రవాహనాల దొంగలు అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

మల్లాపూర్: పార్క్ చేసిన ద్విచక్రవాహనాలను దొంగలిస్తున్న ముఠాను నాచారం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాచారం ఇన్‌స్పెక్టర్ ప్రబాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భద్రాది కొత్తగూడెం మొసలి మడుగు చెందిన సన్నీ(22), దిలీప్(21), నాని(20) జగిత్యాలకు చెందిన ప్రేమ్‌కుమార్(22), శేఖర్(21), రత్నం స్నేహితులు వీరు ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను దొంగలించి అమ్ముతుంటారు. శనివారం వాహనాల తనిఖీలో పోలీసులకు దొరికారు. విచారించగా వాహనాలు దొంగలిస్తున్నట్లు తేలింది. వీరి వద్ద రూ.3.5 లక్షల విలువ చేసే 6 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.


భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



హనుమాన్ చాలీసా పారాయణంలో దుర్గాప్రసాద్ స్వామీజీ

అల్వాల్: కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం పురస్కరించుకొని దర్గాప్రసాద్ స్వామీజీ హనుమద్ దీక్ష పీఠాధిపతులు అనేక సాదుసంతులు పీఠాధిపతులు పాల్గొని రథయాత్ర ప్రారంభించారు. ఓల్డ్ అల్వాల్ హనుమాన్ మందిర్ నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రథయాత్ర కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా బృందం స్వామిజీని ఆహ్వానించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేసి ప్రవచనాలు విన్నవించారు.

మున్సిపల్ సిబ్బందికి కొత్త దుస్తులు



దుస్తులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ దసరా కానుకగా మున్సిపల్ సిబ్బందికి శనివారం కొత్త బట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విహారికా కాలనీ అధ్యక్షుడు ఎస్.సుధాకర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవీ రమణారెడ్డి బీఆర్ఎస్ నాయకులు దంతూరి వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ కోసమే..

- మెరుగైన సేవలందిస్తున్న దుండిగల్‌లోని 'అరుంధతి' ఆస్పత్రి
- బిల్లు కౌంటర్ సైతం లేనివైనం
- అమ్మకిచ్చిన మాట కోసమే అంటున్న 'మర్రి'

కంటోన్మెంట్: కార్పొరేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిన రోజులివి.. ఏ చిన్నపాటి వైద్యానికైనా లక్షల్లో బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. ఆసుపత్రిలో చేరితే చాలు రకరకాల టెస్టులు చేయించుకోవాల్సిందే. ఆయా టెస్టుల రిపోర్టులు వచ్చేదాకా ఆసుపత్రి బిల్లు చెల్లిస్తూ ఉండాల్సిందే.. ఈ నేపథ్యంలో అడపదడపా కొన్ని ఆసుపత్రులు నామమాత్రపు ఫీజులతో వైద్యం అందిస్తూ తమ సేవాభావాన్ని చాటుకుంటున్నాయి. అత్యాధునిక సదుపాయాలతో పూర్తిస్థాయి మల్టీ స్పెషాలిటీ వైద్యం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది దుండిగల్‌లోని అరుంధతి ఆసుపత్రి.



అధునాతన వైద్య పరికరాలతో..

మర్రి రాజశేఖర్ రెడ్డి.. నగర వాసులకు పరిచయం అక్కర్లేని పేరు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి బీఆర్ఎస్ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీ ఓటమి చెందినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతకు ముందే ఎమ్మెల్లార్ గ్రూపు ఆధ్వర్యంలో పలు ఇంజినీరింగ్ కాలేజీలు, స్కూళ్లను విజయవంతం కొనసాగిస్తున్నారు.. ఇదే క్రమంలో రెండేళ్ల క్రితం మెడికల్ కాలేజీ స్థాపనకు శ్రీకారం చుట్టారు. సాధారణంగా వైద్య కళాశాలకు అనుబంధంగా ఏర్పాటు చేసే ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉంచాల్సిన అవసరం ఏమీ లేదు. అయినప్పటికీ కోట్లాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు సమకూర్చారు.



పేర్లు నమోదు చేసుకుంటున్న రోగులు

తల్లిమాటతో..



తన తల్లి అరుంధతి పేరిట మెడికల్ కాలేజీ నెలకొల్పాలని నిర్ణయించుకుని ఆమెతో చెప్పగా.. తన పేరు మీద పెట్టే ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా వైద్యం అందించాలంటూ మాట తీసుకుందని రాజశేఖర్ రెడ్డి చెప్పారు. వెంటనే సరే అని చెప్పినప్పటికీ ఆసుపత్రి నిర్వహణ భారం గురించి ఆలోచించసాగారు. తన కాలేజీ ప్రాంగణంలోని ఓ భవన సముదాయాన్ని ఆసుపత్రిగా మార్చేశారు. వైద్య కళాశాల నిబంధనల మేరకు అవసరమైన సదుపాయాలతో పాటు, పూర్తిస్థాయి కార్పొరేట్ ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలు కూడా సమకూర్చారు. భగవంతుడు తనకు శక్తినిచ్చినంత కాలం ఈ ఉచిత వైద్యాన్ని కొనసాగిస్తానని అంటున్నారు మర్రి రాజశేఖర్ రెడ్డి

చిలుకానగర్ చర్చిలో పరమేశ్వర్‌రెడ్డి ప్రార్థనలు

జంగ్ తెలంగాణ 2023

ఉప్పల్: తాను విజయం సాధించాలని కోరుతూ చిలుకానగర్ చర్చిలో కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పార్థలు చేశారు. అనంతరం ఆశీర్వచనాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చి పాస్టర్స్ ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఉప్పల్ డివిజన్ కావేరినగర్‌లో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి బాకారం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకానగర్ చర్చిలో ఆశీర్వచనాలు అందుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ డివిజన్ కావేరినగర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

బోడుప్పల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

బోడుప్పల్: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరై మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నిమిషాంబిక దేవి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



బోడుప్పల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





హెచ్‌బీకాలనీలో బతుకమ్మ సంబరాల్లో బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని ఫేజ్–1 గ్రౌండ్‌లో కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ ఉత్సాహం నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ బతుకమ్మను రాష్ట్ర ఉత్సవంగా మార్చి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మహిళలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుమ్మడి జంపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో..

అల్వాల్: అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో దుర్గామాత పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గమాతకు పూజలు చేసి ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఏఎంసీ నరసింహారెడ్డి, స్వామి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ హాజరై బతుకమ్మ ఆట పాటలు ఆడి పాడారు.



అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో దుర్గామాత పూజలు



మినీ శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం బతుకమ్మ, దసరా సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రోశేఖర్ శిష్య బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. జయము, జయము, వరవీణా, చంద్రోశేఖరం, కామాక్షి స్తుతి, సర్వశక్తి స్వరూపిణి తదితర అంశాలను సహాన, మనోజ్ఞ, ఆశ్రిత, సాహితి, స్రవంతి, అనన్య, మహాలక్ష్మీ ప్రదర్శించి మెప్పించారు.



ఎండోమెంట్ ఆధీనంలోకి డిఫెన్స్ కాలనీ రామాలయం



అల్వాల్: కొంత కాలంగా డిఫెన్స్ కాలనీ రామాలయంలో అవకతవకలు జరిగాయని డిఫెన్స్ కాలనీవాసులు ఎండోమెంట్ వాసులు ఫిర్యాదు చేయగా ఎండోమెంట్ అధికారులు పరిశీలించి డిఫెన్స్ కాలనీలో ఉన్న రామాలయాన్ని తీసుకుంటున్నామని రంగారెడ్డి ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ తెలిపారు. స్పందించిన డిఫెన్స్ కాలనీ భక్తుల కోరిక మేరకు కొంత సమయం కావాలని ఎండోమెంట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ వచ్చే నెల 1వ తేదీ వరకు సమయం ఇస్తున్నామని అన్నారు. ఈఓ వెంకన్న ప్రతి రోజూ వచ్చి కార్యకలాపాలతో పాటు దుపదీప నైవేద్యాలు చూసుకుంటానని తెలిపారు. ఎండోమెంట్ అధికారులు రవీందర్‌రెడ్డి, చంద్రమోహన్, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

శ్రీనివాసుడి సేవలో..




అల్వాల్ : అల్వాల్ హిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, కన్నారావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



మల్లాపూర్: మల్లాపూర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఎస్వీ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పండపం వద్ద మాజీ హైకోర్టు జడ్జి, ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులర్టీ, మానిటరింగ్ కమిషన్ చైర్మన్ రామలింగేశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు.

జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో ఎల్లగోని అభిషేక్‌గౌడ్

మల్లాపూర్: బీజేవైఎం నాచారం డివిజన్ అధ్యక్షుడు ఎల్లగోని అభిషేక్ గౌడ్ జన్మదిన వేడుకలను నాచారంలో బీజేవైఎం కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పలువురు బీజేపీ నేతలు అభిషేక్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, బీజేవైఎం నేతలు తదితరులు పాల్గొన్నారు.

8.4 కిలోల బంగారు ఆభరణాల స్వాధీనం

అల్వాల్: ఎన్నికల నేపథ్యంలో రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు నేరేడ్‌మెట్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. శనివారం ముషీరాబాద్ భోలక్‌పూర్ ప్రాంతానికి చెందిన బండారి మనోజ్‌కుమార్ నుంచి 8.4 కిలోల బంగారు ఆభరణాలు, 1.3 కిలోల వెండి, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా నేరేడ్‌మెట్ పోలీసులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.